# సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు

రచయిత

**ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం** ఎం.ఏ., పిహెచ్.డి.,

డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్

హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

**తెలుగు అకాడమి**

హైదరాబాదు

1991

***Readings: Saahitya Caritraloo Carcaniiyaamsaalu; Author: Prof. G.V. Subrahmanyam, First Edition 1991, pp XVI++ 734***

© **TELUGU AKADEMI**
Hyderabad

First Edition : 1991

Copies : 3,000

Published by TELUGU AKADEMI, Hyderabad - 500 029 (Andhra Pradesh) under the Centrally Sponsored Scheme of Production of Books and Literature in Regional Languages at the University level of the Government of India in the Human Resource Development, New Delhi

All rights whatsoever in this book are strictly reserved and no portion of it may be reproduced by any process for any purpose without the written permission of the copyright owners

**Price : Rs. 37=50**

Printed in India
Lasertypeset at M/s Frontier Information Technologies, Secunderabad
Printed at M/s DVR Press (P) Ltd., Hyderabad
Andhra Pradesh

# భూమిక

తెలుగు అకాడమి ఇంతవరకు ఇంటర్మీడియట్ స్థాయిలో పాఠ్యగ్రంథాలను వందల సంఖ్యలో ప్రచురించింది. శాస్త్ర గ్రంథ ప్రచురణలో ఇది మొదటి దశ. రెండో దశలో కొన్ని ప్రామాణిక గ్రంథాలకు అనువాదాలను, ఆయా శాస్త్రాంశాల మీద వాటివాటి ప్రాముఖ్యాన్ని పురస్కరించుకొని కొన్ని మోనోగ్రాఫ్‌లను, పారిభాషిక పదకోశాలను, జనరంజక గ్రంథాలను, శాస్త్ర నిఘంటువులను ప్రచురించడం జరుగుతున్నది. వీటితోపాటు వివిధ శాస్త్రాలలో కొన్ని ముఖ్యమైన అంశాలమీద వ్యాసావళి అనే పేరుతో గ్రంథాలు రాయించడం జరుగుతున్నది. సాధారణంగా ఒక్కొక్క గ్రంథంలో వేరు వేరు రచయితలు రాసిన వ్యాసాలుంటాయి. ఈ వ్యాసాలు డిగ్రీస్థాయి విద్యార్థులకు అనుబంధ పఠనీయ సామగ్రిని అందించటమే కాకుండా, కొంతమేరకు ఉన్నత స్థాయిలో అధునాతన పరిజ్ఞానాన్ని కలగజేస్తాయి. ఈ విధమయిన గ్రంథాల వల్ల ఉన్నత విద్యాబోధన భాషగా తెలుగు బాగా నిలదొక్కుకుంటుంది. తెలుగు అకాడమి కృషి పూర్తిగా సఫలమవుతుంది.

"వ్యాసావళి" అనే పేరిట ప్రచురితమవుతున్న గ్రంథాలలో ఇది ఒకటి. ఈ గ్రంథ ప్రచురణలో మాకు తోడ్పడినందుకు రచయితలకు, ముద్రాపకులకు మా కృతజ్ఞతలు.

పాఠకులు ఈ గ్రంథాన్ని అభిమానించి, ఆదరిస్తారని ఆశిస్తున్నాం. సహృదయ విమర్శకులు ఇచ్చే సూచనలను పునర్ముద్రణలో తప్పక పరిశీలించగలం.

# ప్రవేశిక

సాహిత్య విమర్శ సప్రమాణంగా సాగాలంటే సాహిత్య చరిత్ర మాత్రం తెలిస్తే చాలదు; రచయితలు, విమర్శకులు, పరిశోధకులు, సాహిత్య విద్యార్థులూ సాహిత్య వికాస చరిత్రను సమన్వయాత్మకంగా అధ్యయనం చేయాలి. తెలుగులో కవుల చరిత్రలూ, సాహిత్య చరిత్రలూ వచ్చాయి. కాని సాహిత్య వికాస చరిత్ర రాలేదు. అటువంటి ప్రయత్నం కూడా శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా జరగలేదు. అంతేకాదు. ఆ ప్రయత్నంలో సాహిత్య చరిత్రకారులు ఎదుర్కొనే ముఖ్యమైన సమస్యలను గుర్తించి, వాటిని సమన్వయదృష్టితో చర్చించే మార్గాలు సాగలేదు. వీటన్నింటికంటే మరొక ముఖ్యమైన అంశం కూడా ఉన్నది. వికాసచరిత్రకు ఏకసూత్రత కావాలి. సాహిత్య చరిత్ర రచనకు ఒక నిర్దిష్టమైన క్రమసూత్రం ఉంటే చాలు. తెలుగులో వికాసచరిత్రకు మూలమైన ఏకసూత్రత ఇంకా దర్శించబడలేదు.

ఆధునిక ప్రపంచ సాహిత్యాలలో ప్రక్రియావికాస సూత్రాన్ని ప్రాతిపదికగా చేసికొని వ్రాసే సాహిత్య చరిత్రయే వికాస చరిత్రగా ప్రాచుర్యం చెందుతున్నది; సశాస్త్రీయమైన సాహిత్య చరిత్రగా పరిగణింపబడుతున్నది. ఇంగ్లీషుభాషలో కూడా వికాస చరిత్ర భావం ప్రాచుర్యం చెందుతున్నది; కాని, ఏకసూత్రతతో అటువంటి రచన సమగ్రంగా వెలువడలేదు. భారతీయ భాషలలో కూడా సాహిత్య వికాసచరిత్ర స్పృహ ఆధునికంగానూ, ఆదర్శప్రాయంగానూ సంభావింపబడుతూ ఉన్నది. కాని, ఆ మార్గంలో ప్రామాణికమైన రచన ఇంకా వెలువడలేదు. తెలుగులో ప్రక్రియల మీద పరిశోధనలు దాదాపు నలభై ఏళ్లుగా సాగుతున్నా, ప్రక్రియా వికాస సూత్రంతో ఒక సాహిత్య చరిత్ర నిర్మాణం చేయవలసిన అవసరం ఉన్నదన్న స్పృహ ఇంకా సాహిత్య క్షేత్రంలో బలంగా నెలకొనలేదు. దాదాపు ఒక పదేళ్లనుండి నేను సాహిత్య వికాస చరిత్ర నిర్మాణావశ్యకతను గురించి వ్యాసాల ద్వారా, ఉపన్యాసాల ద్వారా సాహితీలోకానికి చాటి చెపుతున్నాను. అయితే, నా అభిప్రాయాల నన్నింటినీ ఒకచోట చేర్చి, కూర్చి అందించే అవకాశం లభించలేదు. 1985లో ఆంధ్రప్రభ దినపత్రికవారు

'సాహిత్య చరిత్ర పునర్నిర్మాణం'(13–5–1985) అనే నా వ్యాసాన్ని ప్రచురించారు. అది ఆంధ్రప్రభ సంపాదకులైన శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావుగారి దృష్టిని ఆకర్షించింది.

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1986) వచ్చిన సందర్భంలో నన్ను అభినందిస్తూ, శ్రీ వెంకటేశ్వరరావుగారు నా భవిష్యత్ సాహిత్య వ్యాసంగాన్ని గురించి అడిగారు. 'సాహిత్య వికాస చరిత్రను వ్రాసి మీ ప్రతిపాదనకు ఒక నిర్మాణాత్మక రూపకల్పనం చేస్తే సాహిత్యానికి మరొక మంచిసేవ చేసినట్లవుతుంది. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకొన్న మీరు ఆ పని చేపట్టి నిర్వహించటంలో ఒక ఔచిత్యం, ఒక ఔన్నత్యం ఉంటుంది' – అని నా మీది అభిమానంతో అన్నారు.

సాహిత్య వికాస చరిత్ర – ఒక వ్యక్తి వ్రాసిన దానికంటె, ఒక పండిత పరిషత్తు చేయవలసిన పని. ఆ రంగంలో కృషి చేస్తున్న పండితులనందరినీ సంఘటితపరిచి, సవిమర్శక చర్చలు జరిపి, ఒక సమగ్ర పథకం రూపొందించి దాన్ని ప్రామాణికంగా సంపాదించవలసిన అవసరం ఉన్నదని నేను శ్రీ వెంకటేశ్వరరావుగారికి వివరించి చెప్పాను. వారుకూడా నా అభిప్రాయాలతో ఏకీభవిస్తూ మెరుపులాంటి ఒక సూచన చేశారు. "అన్నీ సమకూడేంతవరకూ ఆగి ఉన్నదానికంటె, సాహిత్య వికాస చరిత్రను గురించి మీకున్న అభిప్రాయాలనూ,మీ ప్రతిపాదనలనూ, సూచనలనూ కొన్ని వ్యాసాల ద్వారా ప్రజలకు తెలియబరిస్తే, వికాస చరిత్ర రచనా స్పృహకు సాహితీ జగత్తులో కొంత ప్రాచుర్యం, చైతన్యం కలగటానికి వీలుంటుంది కదా! మీరెందుకు ప్రయత్నించకూడదూ?" అని నన్ను ప్రేరేపిస్తూ, 'మీరు ఆ అంశాలను ఆదివారం ఆంధ్రప్రభలో 'కాలమ్'గా వ్రాస్తే సంతోషిస్తాను' అని ప్రతిపాదించారు.

నేను వెంటనే స్పందించాను. 'వ్రాయటం మొదలుపెడితే పదీ, ఇరవై వ్యాసాలతో అయ్యే పని కాదండీ. నూటికి పైబడే వ్యాసాలు నేను వ్రాయవలసి ఉంటుంది. మీరు ప్రచురించవలసి ఉంటుంది. అప్పటికి కొన్ని ముఖ్యమైన అంశాలను మాత్రమే చర్చించినట్లౌతుంది. మీరు దానికి సిద్ధమైతే, నేను దీనికి సిద్ధమే' అని అన్నాను. ఇటువంటి బరువైన అంశాలమీద, ఎంత తేలికగా, పత్రికారచనా పద్ధతిని ఆశ్రయించి 'కాలమ్' నిర్వహించినా శతాధిక వ్యాసాలను సీరియల్‌గా ప్రచురించటం ఒక దినపత్రిక సంపాదకునికి సవాలే అవుతుంది. సాహిత్యపు విలువలు తెలసిన సహృదయులు శ్రీ వెంకటేశ్వరరావుగారు. ఒక్క నిమిషం లోతుగా ఆలోచించి నాతో నిస్సంశయంగా

ఇలా అన్నారు – 'మీరు వ్రాస్తున్నారు; మేము వేస్తున్నాం' పత్రికాముఖంగా పరిశోధనను ప్రజలకు అందించే ప్రయోగాలు చేయటం ఆంధ్రప్రభకు కొత్తకాదు. మీ వ్యాసాల వలన సాహితీలోకంలో ఒక కొత్త అవగాహన ఏర్పడితే అంతకంటె 'సాహిత్యానుబంధానికి' సార్థక్యం మరొకటి ఏమి ఉంటుంది?' ఈ మాటలు ఈ వ్యాస పరంపరకు నాంది పలికాయి.

'సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు' – అనే శీర్షికతో ఈ 'కాలమ్' మొదలైంది. ఈ పేరును ఎన్నుకోవటంలో సహజంగా మూడంశాలు ముడిపడి ఉన్నాయి. ఒకటి – ఈ వ్యాస పరంపరలో ప్రతిపాదింపబడుతున్నవినూత్నాంశాలు సాహితీలోకం చర్చించి, తగిన నిర్ణయాలను తీసుకొనటానికి వీలుగా సంపుటీకరింపబడుతున్నాయి. రెండు – ప్రక్రియావికాస సూత్రానికి సంబంధించిన ఏకసూత్రత, ఏకవాక్యత ఈ ప్రతిపాదనలలో అంతస్సూత్రంగా అనుసంధింపబడి ఉన్నాయి. మరొక మాటలో చెప్పాలంటే – తెలుగు సాహిత్య వికాస రచనకు సంబంధించిన చర్చాసదస్సుకు ఇది ఒక కీలకపత్రం లాంటిది; లేదా – ఒక బృహత్తర ప్రణాళిక వంటిది. మూడు – 'కాలమ్'కు సంబంధించిన పత్రికారచనా స్వభావాన్ని సంతరించుకొన్న వ్యాస పరంపర ఇది. ఒక్కొక్క వారం కనీసం ఒక్కొక్క చర్చనీయాంశాన్ని ఎన్నుకొని స్వయంసమగ్రంగా, ఆసక్తిదాయకంగా, సవిమర్శకంగా ప్రతిపాదించే ప్రవృత్తి ప్రతి వ్యాసంలోనూ ప్రత్యక్షం అవుతుంది. శీర్షికతో వ్యాసం పఠిత దృష్టిని ఆకర్షించాలి; ప్రతిపాదనతో ఆలోచింప చేయాలి; నిర్వహణతో పఠితయొక్క ఆమోదాన్ని గాని, అనుమోదాన్ని గాని సాధించాలి. ఏ వారానికి ఆ వారం ఒక చర్చనీయాంశాన్ని చదివిన తృప్తితోపాటు, వచ్చేవారం మరే అంశం రానున్నదో అనే ఉత్కంఠ పఠితలో రేకెత్తింపజేయాలి. ఈ విధంగా సీరియల్ శీర్షిక సాధించే ప్రయోజనాలను ఈ వ్యాసం పరంపర లక్షించింది. సాధించింది కూడా.

'సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు' – ఆదివారం ఆంధ్రప్రభలో వెలువడటం 1988 ఏప్రిల్ 17వ తేదీ మొదలై, 1990 నవంబరు 18వ తేదీ దాకా నూటముప్పై ఆరు వారాలు అవిచ్ఛిన్నంగా సాగాయి. అవి అదే క్రమంలో ఈ సంపుటిలో కూర్చబడ్డాయి. ఆంధ్రప్రభలోనే 1985 మే 13వ తేదీన ప్రచురించబడిన 'సాహిత్య చరిత్ర పునర్నిర్మాణం' అనే వ్యాసాన్ని 'కొత్తరకం సాహిత్య చరిత్ర రావాలి!!' అనే

శీర్షికతో ఈ సంపుటిలో మొదటి వ్యాసంగా పొందుపరిచాను. కొన్నేళ్లుగా ఈ ఆలోచన నాలో సాగుతున్నదని ఈ వ్యాసం సాక్ష్యం పలుకుతున్నది. అంతేకాదు. 1985 మార్చి 11వ తేదీనాడు ఆంధ్రప్రభ ప్రచురించిన మరొక వ్యాసం 'పద్యశిల్పం: ఛందశ్శిల్పం' ఈ సంపుటిలో 6వ వ్యాసంగా పొందుపరిచాను. అందువలన ఈ సంకలనంలో 138 వ్యాసాలయ్యాయి. పైరెండు వ్యాసాలనూ సందర్భశుద్ధినిబట్టి ఇందులో చేర్చటమయింది.

మరొక మనవి. ఈ వ్యాసపరంపరలో చేసిన ప్రతిపాదనలన్నీ ఈ వ్యాసరచనా కాలంలోనే నేను కొత్తగా చేసినవి కావు. దాదాపు 1960వ సంవత్సరం నుండి నేను వ్రాస్తున్న విమర్శసాహిత్యాన్ని గమనించినా, నేను విద్యార్థులకు కడచిన మూడు దశాబ్దాలుగా సాహిత్య చరిత్రను బోధిస్తూ ఆయా సందర్భాలలో అందిస్తూ వస్తున్న అభినవ సమన్వయాలను దృష్టిలో ఉంచుకొన్నా ఈ గ్రంథంలోని వినూత్న ప్రతిపాద్యాంశాలన్నీ దాదాపు ముప్పైయేళ్ల అధ్యయన ఫలితాంశాలని పరిశీలకులకు తోచక మానదు. ఇంతకు ముందు వ్యాసరూపాలలో వెలువడని ఎన్నో అభిప్రాయాలనూ,పరిశోధనాంశాలనూ, ఈ ధారావాహిక వ్యాసాల ద్వారా సాహితీలోకం ముందుంచటానికి నాకు మంచి అవకాశం లభించింది.

నా సాహిత్య విమర్శకు ప్రక్రియా వివేచనం ప్రాణచైతన్యం. అలా ఏర్పడటం నా అదృష్టంగా కూడా భావిస్తున్నాను. నేటి తెలుగు సాహిత్యక్షేత్రంలో ప్రక్రియాపరమైన సాహిత్య వికాస దృక్పథంతో మన వెయ్యేళ్ల సాహిత్యాన్ని ఒక సమన్వయ దృక్పథంతో, దర్శించి, వివేచించి, విశ్లేషించి, వివరించగలిగిన విమర్శకులు అరుదైపోయారు. ఈ పరిస్థితి మన తెలుగులోనే కాదు భారతీయ భాషా సాహిత్యాలలో కూడా నెలకొని ఉన్నది. ఈ తరుణంలో తెలుగులో ప్రక్రియా వికాస సూత్రంతో సాహిత్య చరిత్రను నిర్మించుకొనగలిగే ఒక ప్రణాళికను ఈ వ్యాసపరంపరలో ప్రతిపాదింప గలిగినందుకు నేనెంతో సంతోషిస్తున్నాను. (చూడండి: ఈ గ్రంథంలో 45వ వ్యాసం; సాహిత్య వికాస చరిత్ర; ఒక ప్రణాళిక) ప్రక్రియాపరంగా సాహిత్య చరిత్ర యుగవిభాగాన్ని చేయటం, సాహిత్య వికాస-అంతర్గతి సూత్రాన్ని వ్యక్తీరించేటట్లుగా యుగవిభాగాన్ని సమన్వయించటం, తెలుగు సాహిత్యంలో వెలువడిన ప్రసిద్ధ ప్రక్రియలకు పేర్లు పెట్టి, వాటి స్వరూప స్వభావాలను వివేచించటం, వివరించటం- మొదలైన అంశాలు

తెలుగు సాహిత్య చరిత్రను ఒక నవ్యాలోకంతో దర్శించటానికి మౌలికంగా తోడ్పడతాయి. ప్రక్రియా విమర్శలో తెలుగును ప్రపంచపటంలో ప్రతిష్ఠాపించుకొనటానికి ఈ వ్యాస పరంపర బలంగా తోడ్పడుతుంది. ఇంగ్లీషులోకి ఈ వ్యాసాలు అనువదించబడితే మన తెలుగు కవులు ప్రక్రియాపరంగా చేసిన విశిష్ట ప్రయోగాల విలువలు ప్రపంచానకి తెలిసే అవకాశం ఏర్పడుతుంది.

ఈ గ్రంథం విద్యార్థులకూ, విమర్శకులకూ, ఉపాధ్యాయులకూ, పరిశోధకులకూ, సాహిత్య చరిత్ర రచయితలకూ వివిధ స్థాయిలలో విశేషంగా ఉపయోగపడుతుంది. ముప్పై ఏళ్లుగా నేను సాహిత్యాన్నీ, సాహిత్య చరిత్రనూ, సాహిత్య విమర్శనూ విద్యార్థులకు బోధిస్తున్నాను; విమర్శ రచనలు చేస్తున్నాను. నేను గమనించిన కొన్ని విశేషాలున్నాయి. ఒక ఉపాధ్యాయుడు ఒక కావ్యాన్ని గురించి కాని, నాటకాన్ని గురించి కాని, మరే సాహిత్య ప్రక్రియను గురించి కాని విద్యార్థులకు బోధించటానికి పూనుకొనే ముందు ఆ రచన ఎటువంటి ప్రక్రియకు సంబంధించిన ఏవిధమైన ప్రయోగమో స్పష్టమైన అవగాహన కలిగిఉండాలి. ప్రక్రియా పరిజ్ఞానం సాహిత్య విమర్శకూ, సాహిత్యానుశీలనానికీ ప్రాణప్రదం. ప్రక్రియ సాహిత్య వివేచనకు కేంద్రబిందువు. ప్రక్రియకు మూలం కవియొక్క సాహిత్య దర్శనం. కాబట్టి విమర్శకుడుకాని, ఉపాధ్యాయుడుకాని కావ్యాన్ని గురించి, కావ్యప్రక్రియను గురించి, కవితాశైలిని గురించి, ఒక కాలంలో ఒక రకమైన సాహిత్య రచనలు వెలువడటానికి కారణమైన అంతర్గతి సూత్రాన్ని గురించి అవగాహనను పెంచుకొనటానికి సాహిత్య దర్శన వివేచన ముఖ్యమౌతుంది. తెలుగులో ప్రక్రియాపరమైన స్థూలపరిజ్ఞానం మాత్రమే ఇంతవరకూ వ్యాప్తిలోఉన్నది. దాని వలన తెలుగు కవుల సాహిత్య ప్రక్రియల స్వరూపస్వభావాలనూ, వ్యక్తిత్వవిశేషాలనూ గుర్తించి, వివేచించటంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పడకపోవటమే కాకుండా, కొన్నిసార్లు అస్పష్ట ప్రతిపాదనలు చేయటం కూడా జరుగుతున్నది. ఫలితాంశంగా చాలమంది విద్యార్థులకూ, విమర్శకులకూ, ఉపాధ్యాయులకూ, పరిశోధకులకూ ప్రక్రియాపరమైన 'నిర్దుష్టె విజ్ఞానం శాస్త్రీయంగా ఏర్పడలేదు; సాహిత్య వికాసం రచయితల సాహిత్యదర్శనాలలో ఏర్పడే అంతర్గతి సూత్రంమీద ఆధారపడి ఉంటుందనే స్పృహ నేటికీ సమగ్రంగా ఏర్పడలేదు. ఈ లోపం తీరి ఒక సక్రమమైన శాస్త్రీయ అవగాహన ప్రక్రియాపరంగా ఏర్పడటానికి

ఈ గ్రంథం తోడ్పడుతుందని నేను గట్టిగా నమ్ముతున్నాను.

తెలుగు కవులు ప్రయోగించిన, ప్రయోగిస్తున్న ప్రక్రియలు శుద్ధమైన ప్రాథమిక (ముడి) ప్రక్రియలు కావు; ప్రౌఢమైన మిశ్రప్రక్రియలు. తెలుగుకవులు భారతీయ సాహిత్య దర్శనాలనుచ దేశీయ దర్శనాలనూ, పాశ్చాత్య సాహిత్య దర్శనాలనూ, ఆయా యుగాలలో తమ దృక్పథాలలో ప్రతిఫలింపజేసి కొనటంతో పాటు తమదైన దేశీయ ప్రాతిపదికలను భూమికలను విస్మరించకుండా విశిష్ట సంశ్లిష్ట మిశ్రప్రక్రియలను సృష్టించటం తమ ప్రత్యేకతగాప్రకటించుకొన్నారు. ఈ సూత్రం భారతకవులైన కవిత్రయానికి ఎంత వర్తిస్తుందో, ప్రబంధకవులకూ, భావకవులకూ, నవ్యసంప్రదాయకవులకూ, అభ్యుదయకవులకూ, నవలా రచయితలకూ, నాటకకర్తలకూ, అంతదాకా ఎందుకు అత్యంత ఆధునిక రచయితలకు కూడా వర్తిస్తుంది. ప్రాథమిక ప్రక్రియలకు సంబంధించిన పరిజ్ఞానంతో మిశ్రప్రౌఢప్రక్రియలనూ, ప్రయోగాలనూ పరిశీలించే ప్రవృత్తి మన తెలుగు విమర్శరంగంలో తీండ్రించుకొని ఉండటంచేత నన్నయనుండి నేటివరకూ ప్రక్రియలలో ప్రయోగాలు చేస్తున్న రచయితల ప్రతిభాప్రాభవాలలోని సృజనాత్మకత తగినంతగా వెలుగు చూడటం లేదు. ప్రాచీన కవులు సంస్కృతాన్నీ, ఆధునిక కవులు ఆంగ్లసాహిత్యాన్నీ అనుసరించటం, అనుకరించటం, అనువదించటం తప్ప సృజనాత్మకతను తెలుగుకవులు ఈ వెయ్యేళ్లలో ఎక్కడ ప్రదర్శించగలిగారు; – అని అధిక్షేపించుకొనే అజ్ఞానస్థాయికి కొందరు ఎదగగలిగారు. ఈ ఆత్మవినాశక విమర్శమార్గంనుండి నిర్మాణాత్మక శాస్త్రీయదృక్పథంవైపు విమర్శను మళ్లించగలిగే చైతన్యం ప్రక్రియా వికాస చరిత్ర స్పృహ వలన ఏర్పడుతుందనటంలో అనుమానం లేదు. ఆ మార్గాన్ని నిర్దేశించి, నిరాఘాటంగా పయనించటానికి సదుపాయాలు కల్పించి, మైలురాళ్లను బాటలో నిలిపి, ఆధునిక వికాసదృక్పథాన్ని ఈ వ్యాస పరంపర కలిగించగలుగుతుందని విశ్వసిస్తున్నాను.

ఆంధ్రసాహిత్య చరిత్రను కవుల చరిత్రగానూ, కాలక్రమగతిలోచెప్పే సాహిత్య పరిణామ చరిత్రగానూ రచించే, అధ్యయనం చేసే ప్రాతపడ్డ పద్ధతి మారి సాహిత్య వికాస దృష్టితో సవిమర్శకంగా, సశాస్త్రీయంగా ఆలోచించి, రచించి, అధ్యయనం

చేసే నవీనపద్ధతికి ఈ వ్యాసపరంపర ఒక నిర్దిష్టమైన మార్గాన్ని చూపిస్తున్నదనీ, దానివలన భవిష్యత్తులో సాహిత్య వికాస చరిత్రకు సంబంధించిన ఒక నవ్య దృక్పథం సాహిత్య జగత్తులో ఏర్పడతుందనీ గాఢంగా నమ్ముతున్నాను.

ఈ వ్యాసపరంపరవలన సాహితీ జిజ్ఞాసువులకు కలిగే కనీస లాభాలను పఠితల సౌకర్యార్థం యిక్కడ వరుసగా పేర్కొంటాను.

1. ప్రక్రియలంటే ఏమిటి? ఉపప్రక్రియలు, అనుప్రక్రియలు అంటే ఏమిటి? వాటి స్వరూప స్వభావాలెలా ఉంటాయి? ప్రక్రియా పరిశీలనంలో విమర్శపాత్ర ఎటువంటిది? సాహిత్య వికాస చరిత్రకూ ప్రక్రియా వికాసానికీ ఉన్న సంబంధం ఏమిటి? యుగవిభాగంలో ఏకసూత్రతను, అంతర్గతి సూత్రంలో ఏకవాక్యతను ప్రక్రియా వికాససూత్రం వలన ఎలా సాధించవచ్చు? మొదలైన అంశాలకు సంబంధించిన పరిశోధనాత్మకమైన పరిజ్ఞానం కలుగుతుంది.

2. సాహిత్యం ప్రక్రియలకు దూరంగా సాగిపోతున్నదనే తిరుగుబాటు వాద ధోరణుల వలన సాహిత్యపువిలువలు సాహిత్యేతర దర్శనాదుల వలన నిర్ణయింపబడే దృక్పథాలు ఏర్పడి, అవి ప్రపంచ సాహిత్య విమర్శకుల తీవ్ర ఖండనలకు ఎలా గురి అయ్యాయో తెలుపుతూ, సాహిత్య దర్శనమూలమైన ప్రక్రియా వికాస సూత్రమే అత్యంత ఆధునిక సాహిత్య విమర్శలక్షణంగా వివరిస్తూ, నేటి సాహిత్య వికాస చరిత్రకు ఆ విమర్శపద్ధతి ఎలా ఉపయోగపడుతుందో అనువర్తితమార్గంలో ఈ వ్యాస పరంపర నిరూపిస్తున్నది.

3. సాహిత్య చరిత్రలు వ్రాసే పద్ధతులెన్ని ఉన్నాయో పేర్కొంటూ, సాహిత్య – చరిత్రను ఏకసూత్రంతో అన్వయిస్తూ నిర్మించటానికి చేసిన ప్రయత్నాల శక్తియుక్తులూ, పరిధులూ పరిమితులూ, జయాపజయాలు వివరిస్తూ సాహిత్య వికాస చరిత్ర ఆ పద్ధతులన్నిటిలో ఉత్తమమైనదనీ, ఆధునికమైనదనీ ప్రతిపాదించటమే కాకుండా, ప్రపంచంలో ఆ పద్ధతికి ప్రాచుర్యం ఉన్నదని వివరించటమైంది.

4. సాహిత్య చరిత్ర అధ్యయనంలో, అధ్యాపనంలో డిగ్రీస్థాయిలోనూ, స్నాతకోత్తరస్థాయిలోనూ పాటించవలసిన ప్రమాణాలను గురించి సూచించటమైంది.

5. కవిత్రయ మహాభారత ప్రక్రియనూ, వారి సాహిత్య దర్శనాన్నీ, వారి కవితా

వ్యక్తిత్వాలనూ, అవి ఆయా కాలాలలో ఆ విధంగా వెలువడటానికి కారణాలైన సాహిత్య దర్శనాలలోని అంతర్గతి సూత్రాన్నీ నిర్దిష్టంగా నిరూపించటమైంది నన్నయ, తిక్కన, ఎఱ్ఱనల ప్రయోగాలు ఏయే ప్రక్రియలో గుర్తించి, పేర్లు పెట్టి, ఆయాకవుల సృజనాత్మక ప్రతిభాశక్తులను వివరించటమైంది.

6. శివకవులలో నన్నెచోడుని రచనలను, పాల్కురికి సోమనాథుని రచనలను విశ్లేషించి, ప్రక్రియాపరమైన నవీనాంశాలకు మౌలికంగా ప్రతిపాదించి ప్రపంచించటమైంది. వస్తుకావ్యం, దేశిపురాణం, చరిత్రకావ్యం – అనే ప్రక్రియలకు లక్షణాలను నవ్యదృక్పథంతో సమర్పించటమైంది.

7. తిక్కన, ఎఱ్ఱన, మారన, నాచనసోముడు, శ్రీనాథుడు, పోతన – మొదలైన ప్రసిద్ధకవుల రచనలకు ప్రక్రియాపరమైన వివరణం ఈ గ్రంథంలో లభిస్తుంది – కథాకావ్యం, మహాకావ్యం, ప్రబంధపురాణ కావ్యం, నామరూపలక్షణ నిర్దేశ సమన్వయాలు విస్పష్టంగా ఈ వ్యాస పరంపర అందిస్తున్నది.

8. పదకవితాశాఖలనూ, శతకప్రక్రియనూ, యక్షగాన నాటక భేదాలనూ ప్రక్రియాపరమైన వివేచనతో విపులంగా పరిచయం చేయటమైనది.

9. భక్తి సాహిత్య ప్రక్రియలు, ఇతర సాహిత్య ప్రక్రియలకంటే ఎలా ప్రత్యేకతను సంతరించుకొంటాయో సమీక్షించటమైంది.

10. తెలుగు సాహిత్య ప్రక్రియ లన్నింటిలో తెలుగువారు సగర్వంగా చెప్పుకొనేది ప్రబంధం. ఇంతవరకూ ప్రబంధాన్ని గురించి ప్రక్రియాపరమైన విమర్శనం శాస్త్రీయంగా వెలువడలేదు. పైపెచ్చు ప్రబంధప్రక్రియను నిరసించే విమర్శలు కూడా విరివిగా వచ్చాయి. ఈ వ్యాస పరంపర శ్రీనాథయుగానికీ, ప్రబంధయుగానికీ దక్షిణాంధ్రయుగానికీ ప్రక్రియ వికాస పరమైన వివేచనను బలంగా అందిస్తున్నది. ప్రబంధప్రయోగాలకు ఒక ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తున్నది. నాచనసోముని చమత్కార ప్రస్థానదర్శనం, శ్రీనాథుని రసోన్ముఖమైన రీతి ప్రస్థానం, ప్రబంధ కవుల అలంకారప్రస్థానం – మొదలైన సమన్వయాలు సాహిత్య చరిత్రను దర్శించే చూపునే నవ్యంగా సవ్యంగా మార్చివేస్తున్నాయి. ప్రబంధ ప్రయోగాలకు బాట చూపింది. అలంకార ప్రస్థానంలో అగ్రగణ్యంగా భావింపబడే 'వక్రోక్తి జీవితం' ప్రబంధాలలోని

వర్ణనలకూ, వస్తువులకూ, అలంకార ప్రయోగాలకూ, పాత్రకల్పనకూ, రసచిత్రణలకూ, శ్లేషప్రయోగాలకూ, ద్వ్యర్థి చమత్కారాలకూ – అన్నింటికీ వెనుక వక్రోక్తి జీవితం చైతన్యసూత్రంగా, మార్గదర్శకంగా ఉన్నదని సవిమర్శకంగా ఈ వ్యాస పరంపర సమీక్షించింది. నాకు తెలిసినంతవరకు సాహిత్య దర్శన పరంగా, ప్రక్రియాపరంగా ప్రబంధానికి ఇంతటి శాస్త్రీయ సమన్వయం ఇంతకు ముందు ఇవ్వబడలేదు. క్రొత్తబాట చూపిస్తున్నది ఈ గ్రంథం.

11. శ్లేష కావ్యం, శృంగార కావ్యం, చిత్రకవితా కావ్యం, త్యాగరాజకృతి, వేమన పద్యం – మొదలైన అంశాలమీద ప్రక్రియాపరంగా సాగిన చర్చ ఇంతకు పూర్వ స్పృశింపబడని అంచులకు చేరుకొని నవ్య సమన్వయాలను అందిస్తున్నది.

12. ఆధునిక సాహిత్య వికాసాన్ని ప్రక్రియాపరంగా, ఏకసూత్రతను పాటిస్తూ పరిశీలించిన మొదటి గ్రంథం ఇదేననుకుంటాను. వీరేశలింగం పంతులుగారి కాలంనుండి పాశ్చాత్య ప్రాథమిక (మూల) ప్రక్రియలు తెలుగు సాహిత్య రంగంమీద ఎలా తమ ప్రభావాన్ని చూపి ప్రయోగాలకు తోడ్పడ్డాయో ఈ వ్యాస పరంపర వివరిస్తున్నది.

13. తెలుగు నాటక ప్రయోగాలను ప్రయోగ దృష్టితో పరిశీలించి విషాదాంత నాటకాలూ, విషాద గంభీర రూపకాలూ అనే విభాగం చేసి, క్లాసిక్, ఎపిక్ ప్రమాణాలు సంతరించుకొన్న సంప్రదాయ సాంఘిక సమస్యానాటకాలను సమీక్షించి నాటక యుగాన్ని సాహిత్య చరిత్రలో దర్శించింది ఈ వ్యాస పరంపర.

14. 'లిరిక్కు' తెలుగు సాహిత్య ప్రక్రియను ప్రభావితం చేసిన వైఖరిని నిశితంగా పరిశీలించి పునరుజ్జీవన యుగ ప్రవృత్తి కలిగిన ఇంగ్లీషు లిరిక్కులు గురజాడ రాయప్రోలులను ఉత్తేజితులను చేస్తే, ఆంగ్లకాల్పనిక యుగ లిరిక్ కృష్ణశాస్త్రి కవితకు ప్రేరకమయిందని పేర్కొనటం జరిగింది. (చూడు, లిరిక్కు లేగరేసిన రెండు జెండాలు (73 వ వ్యాసం) పు. 368, 369)

15. లఘుకావ్యం, ఖండకావ్యం, కవిత, కవిత్వం, కావ్యం, గీతం, గేయం, గేయకావ్యం, పాట, – మొదలైన కాల్పనిక కవితాయుగ ప్రక్రియల స్వరూప స్వభావాలను గురించి సమన్వయాత్మక విమర్శ సాగింది; నవ్యదృక్కోణాలు

ప్రసరించాయి.

16. 'నవలాయుగం' – అని ఆ ప్రక్రియను గౌరవించి, విశ్లేషించింది ఈ వ్యాస పరంపర.

17. నవ్య సంప్రదాయ కావ్యయుగ చర్చ ఈ గ్రంథంలో ప్రత్యేకంగా చెప్పుకోతగింది. 89వ వ్యాసం నుంచి 105వ వ్యాసం వరకూ ఈ యుగ చైతన్యం కావ్యాలలో, నవలలలో, నాటకాలలో, విమర్శలో ఎలా ప్రతిఫలించిందో, ఎంత ఉదాత్తమైన ఉజ్జ్వల సాహిత్యం ఈ యుగంలో సర్వ ప్రక్రియలలో వెలువడిందో వివరంగా నిరూపించటమైంది.

18. సాహిత్యోద్యమాలూ, సామాజికోద్యమాలూ, వాటి స్వరూప స్వభావాలూ, ఆయా ఉద్యమాలలో వెలువడే సాహిత్య ప్రయోగాలూ ఎలా ఉంటాయో విశ్లేషించటమైంది.

19. ఆధునిక కావ్యేతిహాస యుగాన్ని గురించి వ్రాసిన వ్యాసాలు (110 వ్యాసం నుండి 131 వ్యాసం వరకు) సమకాలీన సాహిత్యాన్ని ప్రక్రియాపరంగా వర్గీకరించి విలువ కట్టిన ప్రథమ ప్రయత్నం ఇది. ఆధునిక సాహిత్య చరిత్ర ఇందులో రూపు కట్టుకొన్నది. మినీ కవిత, ఖండకావ్యం నుంచి మహాకావ్యం ఇతిహాస మహాకావ్యం, కావ్యేతిహాసం – మొదలైన ప్రక్రియలను వినిర్మించిన సమకాలీన ప్రసిద్ధ కవుల రచనలను అనుశీలించటమైంది.

20. నేటి పత్రికలు సమీక్షా వ్యాసాన్ని ఎలా పోషిస్తున్నవో పేర్కొని, కడచిన అయిదేళ్లుగా సాహిత్య విమర్శ పత్రికారచనా స్వభావంతో బహురూపాలలో ఎలా పరవళ్ళు తొక్కుతున్నదో విశ్లేషణాత్మకంగా వివేచించటమైంది.

ఈ విధమైన ఆలోచన కొత్తది. దానికి స్వయంగా రూపకల్పన చేసికొని ఈ చర్చనీయాంశాలను నిర్వహించాను. సాహిత్య చరిత్రకూడా ఒక ప్రక్రియగా పరిగణించవచ్చునని 3వ వ్యాసంలో ప్రతిపాదించాను. నేనీ వ్యాసపరంపరను పత్రికా రచనా స్వభావంతో రూపొందించి, దానికొక ప్రక్రియ గౌరవాన్ని కల్పించానని భావిస్తున్నాను. నేనిచ్చిన ప్రణాళికను ఆధారంగా చేసికొని

సాహిత్య వికాస చరిత్రను వినిర్మిస్తే అదికూడా ఒక విశిష్టప్రక్రియ కాగలదని

నేను విశ్వసిస్తున్నాను. అందువల్లనే ఈ వ్యాసవాహిని ఈ రకమైన ప్రయత్నానికి భరతవాక్యం కాదు నాందీవాక్యం కావాలి! అని ఆశిస్తూ చివరి వ్యాసాన్ని వ్రాశాను.

ఈ రచన మూడు దశాబ్దాల సాహిత్యాధ్యయనం వలన కలిగిన సంస్కార ఫలం. ఈ సంపుటిలో నవ్య ప్రతిపాదన లేని వ్యాసం లేదు. ప్రక్రియలను గుర్తించి పేర్లు పెట్టటంలో నవ్య పారిభాషిక పదాలను కొన్నింటిని కల్పించాను. అయినా, అవి సాహిత్య వ్యవహారానికి దగ్గరగా ఉండేటట్లు, పేరు వింటేనే దాని తీరు, సౌరు గమ్యమానమయ్యేటట్లు చూచాను. ప్రాచుర్యంలో ఉన్న కొన్ని పారభాషిక పదాలకు నిర్దిష్టమైన అర్థాలను నిర్ణయించాను. ఇతర భాషలలోనుంచి తెచ్చుకొనే పారిభాషిక పదాలకు రూపంలోనూ, అర్థంలోనూ, ఆచరణంలోనూ అవగాహనలోనూ మార్పు వచ్చి, అవి దేశియతను సంతరించుకొంటే, వాటి స్వరూప స్వభావాలను సమీక్షించాను. అవసరమున్నచోట తులనాత్మక అధ్యయనం పద్ధతిలో పారిభూషిక పద నిర్ధారణం చేశాను. ప్రక్రియల పేర్లే తెలుగులో అవసరమున్నచోట తులనాత్మక అధ్యయన పద్ధతిలో పారిభూషిక పద నిర్ధారణం చేశాను. ప్రక్రియల పేర్లే తెలుగులో స్థిరపడని కాలంలో ఉపప్రక్రియల పేర్లను గురించి చర్చింటం కష్టం. అయినా, ఎడనెడ ఆ పని కూడా చేశాను. ఈ సంపుటిని సహృదయుల ముందుంచాను.

సాహిత్య తపస్సు లాంటి ఈ రచనను నా జీవితానికి వెలుగుబాట చూపించి, నాలోని దివ్యచైతన్యాన్ని జాగృతం చేస్తూ ఆశీర్వదిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యచరణాలకు అంకితంగా అర్పిస్తున్నాను.

దాదాపు రెండున్నరేళ్ళు ప్రతి ఆదివారం సాహిత్యానుబంధంలో సీరియల్‌గా ప్రచురించి, నన్ను ప్రోత్సహించిన ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావుగారికీ, వారి యాజమాన్యానికీ, సహాయ సంపాదక మండలికీ నా కృతజ్ఞతాభివందనాలు. వ్యాసాలు వ్రాస్తున్నప్పుడు వివిధాంశాలపై చర్చలలో పాల్గొని తమ స్నేహ ప్రవృత్తితో నాలో ఉత్సాహాన్ని కలిగించిన మిత్రులు ఆచార్య రవ్వా శ్రీహరి, డాక్టర్ ముదిగొండ వీరభద్రయ్య, శ్రీపాతూరి నాగరాజుగారలకు కృతజ్ఞతలు.

పత్రికలో వ్యాసాలు వెలువడుతున్నప్పుడు చాలమంది పఠితలు అవన్నీ కలిపి పుస్తకంగా ప్రచురిస్తే ఉపయోగకరంగా ఉంటుందని సూచించేవారు. అయితే పుస్తక

ప్రచురణ అంత సులభమైన విషయం కాదు. నేను 'సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు' ను తెలుగు అకాడమి సంచాలకులు శ్రీ వి. కొండలరావుగారి వద్దకు తీసికొని వెళ్ళి ప్రచురణ కోసం అభ్యర్థించాను. ఈ వ్యాసాలు కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థులకు, అధ్యాపకులకు విమర్శకులకు, పరిశోధకులకు, సాహిత్య రసికులకు, సాహిత్య చరిత్రకారులకు ఉపయోగపడతాయని వారు నిర్ణయించి తెలుగు అకాడమి పక్షాన ప్రచురించటానికి దయతో అంగీకరించారు. వారి అభిప్రాయాన్ని సమర్థించి జాయింట్ డైరక్టర్ డాక్టర్ కె. భక్తవత్సలరావుగారు ఈ ప్రచురణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ.వి కొండలరావుగారు రిటైర్ అయిన తరువాత తెలుగు అకాడమి సంచాలకులుగా నియుక్తులైన శ్రీ.సి.యన్.వి సుబ్బారెడ్డిగారి పర్యవేక్షణలో ఈ గ్రంథముద్రణ ముగుస్తున్నది. ఈ ప్రచురణను చేపట్టిన తెలుగు అకాడమివారికి విశేషించి శ్రీ.వి. కొండలరావు, శ్రీ.సి.యన్.వి సుబ్బారెడ్డి, డా॥ కె. భక్తవత్సలరావుగారలకు నా కృతజ్ఞతాభివందనాలు.

ఈ వ్యాసాలు రాసేటప్పుడు నాకు కావలసిన గ్రంథాలకు ఎందరో మిత్రులు, విద్యార్థులు సమకూర్చారు. నా సహధర్మచారిణి చి॥సౌ॥ సుశీల, మా చిరంజీవులు నాకు తగినంత విశాంత్రి దొరికేటట్లు చూస్తూ కార్యభారం తాము వహించేవారు. అందరికీ నా శుభకాంక్షలు.

సహృదయుల ముందు ఈ చర్చనీయాంశాలు ఉంచుతున్నాను. భవిష్యత్తులో సాహిత్య వికాస చరిత్ర వెలువడాలని ఆకాంక్షిస్తున్నాను.

31.1.1991 **జి.వి. సుబ్రహ్మణ్యం**

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | క్రొత్తరకం సాహిత్య చరిత్ర కా(రా)వాలి!! | 1 |
| 2. | వికాస చరిత్రకు వెలుగుబాట | 5 |
| 3. | ప్రక్రియగా సాహిత్య చరిత్ర | 9 |
| 4. | 'ఆదికవి' యను పిలుపున కర్థమేమి? | 12 |
| 5. | అభిరుచి – పద్యరుచి | 16 |
| 6. | పద్యశిల్పం : ఛందశ్శిల్పం | 20 |
| 7. | సద్యోయౌవనం సకృత్తు | 24 |
| 8. | పంపయుగం మీద నన్నయ తిరుగుబాటు | 28 |
| 9. | కన్నడ కాగడా! తెలుగువెలుగు | 32 |
| 10. | మర్రిచెట్లూ మామిడంట్లూ | 36 |
| 11. | భక్తిగీతి : వాదనీతి | 40 |
| 12. | శివకవి యుగం చెప్పిన నీతులు | 45 |
| 13. | తిక్కన తీరులు | 50 |
| 14. | తిక్కన తెరువులు | 55 |
| 15. | తిక్కన తీర్పులు | 60 |
| 16. | తిక్కన నేర్పులు | 65 |
| 17. | ప్రథమాంధ్ర మహాపురాణం | 70 |
| 18. | అనుకర్తనుండి యుగకర్త వరకూ | 75 |
| 19. | ప్రబంధ పరమేశ్వరుడు | 80 |
| 20. | సంవిధాన చక్రవర్తి | 86 |
| 21. | నవీనగుణ సనాథుడు | 92 |
| 22. | బిరుదాల సరదాలరాయడు | 98 |

23. మహాకావ్యద్వయం 103

24. 'శ్రీనాథుడు రసప్రసిద్ధ ధారాధుని' 107

25. ఆంధ్ర భాషానైషధాబ్జభవుడు 113

26. విలాస కావ్య విజృంభణం 119

27. అక్షయశిల్పం : అక్షరశిల్పం 124

28. భాగవత పురాణ ఫల రసాస్వాదన 129

29. భక్తికవిత్వ : వర్గ సామరస్యం 135

30. సంకీర్తన సాహిత్యం మధురభక్తి మహార్ణవం 141

31. శతక ప్రక్రియ – సామాజిక సాహిత్య స్పృహ 146

32. నాసికేతోపాఖ్యానం శాంతరస కావ్యమా? 151

33. కథా కావ్యాలూ: జాతివార్తా చమత్కారాలూ 156

34. భాషాయుగాలు – సాహిత్య యుగాలు 161

35. యుగ విభాగం : ప్రక్రియా పరిజ్ఞానం 166

36. గడుసరి కవి కంటె పొడుగరి ప్రక్రియ 171

37. కవిత్వవేది జడ్జిమెంటు : ఆరుద్ర ఆర్గ్యుమెంటు 176

38. యువతిగా, సతిగా, మాతగా కవిత 182

39. వెల్చేరువారి కవితా విప్లవాలు187

40. కోశాంబి క్రొత్తబాట 192

41. ద్వంద్వాతీత ప్రక్రియ 197

42. అసంపూర్ణ విప్లవమా 203

43. సంస్థాన కవులు : సమాజకవులు 207

44. 'చూచావా దేవతల రూపాలు కూడా
కాలం చేతుల్లో ఎలా మారిపోతాయో' 212

45. సాహిత్య వికాస చరిత్ర – ఒక ప్రణాళిక 217

| | | |
|---|---|---|
| 46. | ప్రక్రియకు దర్శనం మూలం | 223 |
| 47. | ప్రక్రియా పరిశీలనంలో అధివిమర్శ – అంతరంగ విమర్శ | 228 |
| 48. | చతురోక్తి చతురాననుడు – శ్లేషోక్తి శేషేంద్రుడు | 233 |
| 49. | ప్రబంధప్రస్థానంలో వక్రోక్తి జీవితం | 238 |
| 50. | ప్రకరణ వక్రతకు ప్రథమ శృంగం శృంగార శాకుంతలం | 243 |
| 51. | ప్రబంధ వక్రతలో భిన్న ధ్రువాలు పెద్దన సూరనలు | 248 |
| 52. | వక్రతకే వన్నె తెచ్చిన పురవర్ణన | 254 |
| 53. | వర్ణనలో వేసవి వక్రోక్తికి వాచవి | 259 |
| 54. | ప్రకరణం నుండి పద్యం మీదకు వాలిన వైచిత్రి | 265 |
| 55. | అలంకార వర్గ వైరుధ్యమే ప్రబంధాల శైలీవైవిధ్యం | 271 |
| 56. | శ్లేషకావ్య యుగానికి చివరి మజిలీ | 277 |
| 57. | తాతతండ్రులకు తగిన యుగాలు | 282 |
| 58. | యక్షగాన నాటక యుగం | 288 |
| 59. | 'రతి రతి కోసమే' – శృంగార యుగ కవుల శ్రుతిమించిన నినాదం | 294 |
| 60. | పండితులను మెప్పించే చిత్రకవిత భారతినే నొప్పించే చిత్రహింస | 299 |
| 61. | త్యాగరాజకృతి : ఆత్యంతిక ప్రక్రృతి | 304 |
| 62. | వేమన యోగి: పద్యం ప్రక్రియ; మకుటం ముద్ర | 309 |
| 63. | మూడు ఉషస్సులు ముంగిట్లో ముగ్గులు పెట్టిన ముచ్చటైన శతాబ్ది | 314 |
| 64. | ప్రాధాన్యాంశ వివక్షా కాలం | 319 |
| 65. | పంతులుగారు పండించిన సీమ వంగడాల మెట్టపైరు పంటలు | 325 |
| 66. | 'నాటక యుగం' – నామసార్థక్యం | 330 |
| 67. | కవితాచరిత్రలు మాత్రమే సాహిత్య చరిత్రలు కావు | 335 |

| | | |
|---|---|---|
| 68. | ఆలోచిం(చటం)చే ప్రక్రియకు అలవాటు చేసిన పంతులుగారు | 340 |
| 69. | విషాద గంభీర రూపకాలు : విషాదాంత నాటకాలూ | 345 |
| 70. | సంప్రదాయ నాటకాలూ సాంఘిక సమస్యసా నాటకాలూ | 350 |
| 71. | కన్యాశుల్కం: ప్రతాపరుద్రాయం క్లాసిక్, ఎపిక్ ప్రమాణాలు | 355 |
| 72. | నాటక ధర్మం నాలుగు పాదాలా నడిచింది | 360 |
| 73. | లిరిక్కు లెగరేసిన రెండు జెండాలు | 365 |
| 74. | కృష్ణశాస్త్రి మ్రోయించిన మోహన మురళి | 370 |
| 75. | కాల్పనిక కవితకు కవల పిల్లలు | 376 |
| 76. | 'కాల్పనికత'నుండి 'క్లాసిసిజం' వైపు | 381 |
| 77. | కాల్పనిక కవితలో ఆరు రకాల స్వేచ్ఛలు | 386 |
| 78. | ప్రక్రియా పరిభాషలో మార్పు అనివార్యం | 392 |
| 79. | గోవులను కాసేవాడున్నాడు గొర్రెలను కాసేవాడే లేడు | 397 |
| 80. | ఖండకావ్యాలలో గీతాలూ, గేయాలు | 403 |
| 81. | కాల్పనిక గేయకావ్యాలు: పాటలు | 409 |
| 82. | నవల కవిత కంటె పొడుగరి రూపకం కంటె రూపవతి | 416 |
| 83. | నవలా యుగానికి నాయకమణి 'మాలపల్లి' | 422 |
| 84. | తెలుగులో మొదటి సాంఘిక ఐతిహాసిక నవల | 427 |
| 85. | కాల్పనిక నవలా కావ్యం, సాంఘిక నవలా కావ్యేతిహాసం | 432 |
| 86. | విమర్శ గాంధారి కళ్ళగంతలు విప్పాలి! | 438 |
| 87. | నవలా వికాసంలో నవనవ వర్తులాలు | 444 |
| 88. | కదులుతుంది, కదిలిస్తుంది తెలుగువారి కథానిక | 449 |
| 89. | 'సంప్రదాయం నిలిచే ఉంటుంది హమేషా' | 455 |
| 90. | ప్రశ్నించటం ప్రగతికి ప్రారంభం | 460 |
| 91. | పేరులో పోలికలున్నా తీరులో సౌరులు మనవే | 465 |

| | | |
|---|---|---|
| 92. | నవ్య సంప్రదాయం మరొక సాహిత్య దర్శనం | 471 |
| 93. | అభ్యుదయవాదులు తెచ్చిన మార్పులు | 476 |
| 94. | అభ్యుదయవాదం: నవ్య సంప్రదాయవాదం | 481 |
| 95. | నవ్యసంప్రదాయవాదులు – తిప్పికొట్టిన దాడులు | 486 |
| 96. | ఇంగ్లీషు విశ్వనాథ : తెలుగు ఇలియట్ | 491 |
| 97. | 'రసము వేయి రెట్లు గొప్పది' | 496 |
| 98. | నవ్యసంప్రదాయవాదుల నవరస సూక్తం | 501 |
| 99. | నవ్యసంప్రదాయం : చారిత్రక కావ్యం | 506 |
| 100. | నవ్యసంప్రదాయం: చారిత్రక నవల | 511 |
| 101. | నవ్యసంప్రదాయం : జాతీయ దృక్పథం | 516 |
| 102. | నవ్యసంప్రదాయ రసదర్శనం : 'ధర్మవీర ఏవ రసానాం రసః' | 521 |
| 103. | నవ్యసంప్రదాయోద్యమం: సాహిత్య విమర్శ | 527 |
| 104. | విమర్శకు వివేచన వెన్నెముక | 533 |
| 105. | కాదనలేని వాస్తవం నవ్యసంప్రదాయోద్యమం | 538 |
| 106. | ఖండకావ్యాలను శంఖాలుగా పూరించిన శ్రీశ్రీ – దాశరథి | 543 |
| 107. | ఉద్యమ చారిత్రక కావ్యం : 'కుందుర్తి తెలంగాణా' | 548 |
| 108. | ఆరు రకాల అభ్యుదయ కవులు | 555 |
| 109. | జాషువా కవి జాతికిచ్చిన కానుక 'విషాద గంభీర కావ్యం' | 560 |
| 110. | అనేకత్వంలో ఏకత్వం సాధించిన ఆధునిక ప్రక్రియ 'ఖండకావ్యం' | 566 |
| 111. | పరిపూర్ణ కావ్యం కోసం పదేళ్ళ కవితా తపస్సు | 572 |
| 112. | ఆధునిక కావ్యజగత్తు అభినవ ప్రశ్నోపనిషత్తు | 577 |
| 113. | మానవేతిహాస మహాకావ్యం | 582 |
| 114. | ఆధునిక కవితకు ఆయుస్సూత్రం భావచిత్రం | 588 |
| 115. | ఆధునిక కవిత్వాభివ్యక్తిలో భావచిత్ర శైలులు | 593 |

| | | |
|---|---|---|
| 116. | మేనిఫెస్టోలు : కావ్యశాస్త్రాలు | 599 |
| 117. | ప్రక్రియలు : రూపాంతర ప్రక్రియలు | 605 |
| 118. | ఇతిహాసకావ్యం: కావ్యేతిహాసం | 611 |
| 119. | అవిచ్ఛిన్నతకు అక్షర సంకేతం ఆధునికత | 617 |
| 120. | ఆధునిక కావ్యవికాసం : రెండు వరాలు | 623 |
| 121. | ఆధునిక కావ్యానికి పెంపుడు తల్లి | 629 |
| 122. | ఒక తొడిమకు పూసిన రెండు పూలు | 634 |
| 123. | నవవిధ ప్రక్రియా వికాస సూత్రం | 639 |
| 124. | ఆధునిక ఆధ్యాత్మిక కావ్యాలు: అయిదు రకాల కవితా శైలులు | 645 |
| 125. | ఆధునిక తాత్త్విక కావ్యాలు : ఆవిర్భావ వికాసాలు | 651 |
| 126. | ఆధునిక సామాజిక కావ్యం: జాతి వార్తా చమత్కార ప్రయోగం | 658 |
| 127. | ఆధునిక సమగ్ర సామాజిక కావ్యం: ‘ఆసుపత్రి గీతం’ | 664 |
| 128. | అశ్వహృదయంలాంటిది ప్రతీకతత్వం | 671 |
| 129. | దీర్ఘకవితకు తెలుగు దీర్ఘాయువు | 677 |
| 130. | దీర్ఘకవితలలో సముద్రాలు | 683 |
| 131. | ఆధునిక కావ్యేతిహాసయుగం అన్నివిధాలా పరిపూర్ణయుగం | 689 |
| 132. | ఆధునిక కావ్యం: అనుభూతి కవిత | 695 |
| 133. | పత్రికల పుత్రికలు ఆధునిక ప్రక్రియలు | 701 |
| 134. | నేటి సాహిత్య జీవితంలో మేటి ప్రక్రియ ‘సమీక్షా వ్యాసం’ | 707 |
| 135. | నేటి సాహిత్యోద్యమంలో విమర్శకులే నాయకులు | 714 |
| 136. | తెలుగు సాహిత్య చరిత్ర: వికాసదృక్పథం | 720 |
| 137. | నినాదాలు లేని సాహిత్యోద్యమం | 726 |
| 138. | కాబోదిది భరతవాక్యం! కావాలిది నాందీ వాక్యం! | 731 |